క్లుప్తంగా

25న సంఘం శరణం గచ్ఛామి రూపక ప్రదర్శన

రాయచోటి అర్బన్ : సంఘం శరణం గచ్ఛామి నిత్యరూపకాన్ని ఈనెల 25న రాయచోటి పట్టణంలో ప్రదర్శించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్రకార్యదర్శి పి.శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహులు తెలిపారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జీవిత చరిత్ర, బోధనల ఆధారంగా ప్రదర్శన ఉంటుందన్నారు. అభ్యుదయ ఆర్ట్స్ కళాకారులు హైదరాబాద్ వారిచే పట్టణంలోని గఫారియా ఫంక్షన్‌హాల్‌లో ప్రదర్శన జరుగుతుందన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, అభ్యుదయవాదులు, మేధావులు, పలు సంఘాల నేతలు తిలకించి విజయవంతం చేయాలంటూ కోరారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ పెంచలయ్య, సభ్యుడు డిసి వెంకటయ్యలు పాల్గొన్నారు.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వం

గాలివీడు : గడప గడపకు మన ప్రభుత్వం గాలివీడు మండలంలో శుక్రవారం నుంచి జరుగనున్నట్లు ఎంపీడీఓ శేఖర్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పాల్గొంటారన్నారు. 20, 21వ తేదీల్లో గరుగుపల్లి, 22, 23వ తేదీల్లో గుండ్లచెరువు గ్రామం, 24, 25వ తేదీల్లో పేరంపల్లి, గోపనపల్లి గ్రామాల్లో, 27, 28వ తేదీల్లో పూనుకుంట, బోరెడ్డిపల్లెల్లో, 30, 31వ తేదీల్లో పందికుంట గ్రామం, ఫిబ్రవరి 1, 2న కొర్లకుంట, 3,4న సిసి పల్లెల్లో కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలోని ప్రజాప్రనిధులు తదితరులు హాజరుకావాలని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

చిన్నమండెం : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రమేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని నెలలుగా తక్కువ నగదు నుంచి ఎక్కువ నగదు వరకు సైబర్ నేరాల ద్వారా డబ్బు సంపాదన కోసం పలు యాప్‌ల ద్వారా లోన్లకై ఫోన్లు చేస్తున్నారన్నారు. వీటిని నమ్మి అత్యాశకు పోయి ప్రజలు మోస పోకూడదని సూచించారు. డబ్బులు జమ చేసే సమయంలో ఒకటికి పది సార్లు ఆలోచించుకోవాలని, జమ చేసే ముందు ఏదైనా అనుమానం ఉంటే పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మందుల పంపిణీ



పెనగలూరు : మండల కేంద్రంలోని అరుంధతివాడలో గురువారం వైద్య సిబ్బంది మందులను పంపిణీ చేశారు. వైద్యాధికారుల ఆదేశాల మేరకు అరుంధతివాడ దేవాలయం వద్ద వివిధ రకాల చిన్నచిన్న వ్యాధులకు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇలా పంపిణీ చేయడం వలన వృద్ధులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.


పాడి రైతులను గుర్తించండి

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని పాడి పశువుల రైతులను గుర్తించాలని ఎంపీడీఓ వెంకటరమణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మద్దిరేవుల సచివాలయంలో వలంటీర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని పాడి రైతులను గుర్తించి పాల ఉత్పత్తి వినియోగం గురించి రైతులకు తెలపాలన్నారు. పాడి రైతులు ఉత్పత్తివారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి పశువు పెంపకం, పాల ఉత్పత్తి విధానం, రైతుల వివరాలు సేకరిస్తే పాల ఉత్పత్తి విధానం పాడి రైతులకు అవసరమయ్యే దాణా, గడ్డి గింజలు ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శివయ్య, సర్పంచ్ చంద్రమ్మ, వలంటీర్లు పాల్గొన్నారు.

గొబ్బెమ్మ నిమజ్జనం

పెనగలూరు : మండల కేంద్రమైన పెనగలూరు దళితవాడలో బుధవారం రాత్రి గొబ్బెమ్మను నిమజ్జనం చేశారు. రాత్రి నుంచి గ్రామ పురవీధులలో గొబ్బెమ్మ పాటలు పాడుతూ గురువారం వేకువజామున ఆచారం ప్రకారం మహిళలు గొబ్బెమ్మ అమ్మవారిని నీటిలో నిమజ్జనం చేశారు. గ్రామంలో గొబ్బెమ్మను పెడితే ఆ గ్రామం చల్లగా ఉంటుందని తమ నమ్మకమని మహిళలు తెలిపారు.

ఆడబిడ్డలను ఆదరించండి



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల

ఓబులవారిపల్లె : మగబిడ్డలతో సామానంగా ఆడబిడ్డలను ఆదరించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.శ్యామల పేర్కొన్నారు. గురువారం చిన్నఓరంపాడు దిగువపల్లె గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో బేటి బాచవ్– బేటి పడావ్ కార్యక్రమన్ని నిర్వహించారు. శ్యామల మాట్లాడుతూ లింగ వివక్షత చూపించకూడని ప్రస్తుతం సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ప్రభుత్వాలు అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, ఆశ వర్కర్‌లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆర్థిక అసమానతలను చేరిపేందుకే సంక్షేమం

- తాటిగుంటపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం
- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తదితరులు

వీరబల్లి : రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను చేరిపేందుకే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని తాటిగుంటపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన కొనసాగిస్తున్నారిని పేర్కొన్నారు. అలాగే నవరత్నాలు ప్రతి ఇంటికీ చేరేలాగా రాష్ట్రంలోని వినూత్న పద్ధతిలో సచివాలయం వ్యవస్థను ఏర్పాటు చేసి ఆయా గ్రామాల్లో వలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేసి లబ్ధిదారు వద్దకు నేరుగా పింఛన్లు తదితర పథకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఫింఛన్ కావాలంటే తెలుగు తమ్ముళ్ళు సిఫార్సు చేస్తే తప్పా ఫింఛన్ వచ్చేది కాదని, ప్రస్తుతం అలాంటివన్నీ లేకుండా జగనన్న పాలన సాగుతుందని, నిజమైన లబ్ధిదారుల ఇంటి వద్దకే పథకాలను చేరవేస్తున్నామన్నారు. సంక్షేమం అందిస్తున్న తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సచివాలయం సిబ్బందికి ఎమ్మెల్యే సూచించారు.

సచివాలయం, వైఎస్సార్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం ప్రారంభం

మండల పరిధిలోని తాటికొండపల్లె పంచాయతీలో నూతనంగా నిర్మించిన సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, ఆర్‌బీకేలను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రభుత్వ పథకాలు గురించి సచివాలయానికి విచ్చేసే వారికి వివరిస్తూ లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

షికారుపాలెం గ్రామస్తులు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రజాప్రతినిధుల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. గురువారం వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే మేడా ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు సీసీ రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేసి, రోడ్లను నిర్మించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, జెడ్పీటీసీ శివరాం గౌడ్, సర్పంచ్ గోపినాథ్ రెడ్డి, ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి, వీరనాగిరెడ్డి, తిమ్మారెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, అనిల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, సింగల్ విండో ప్రెసిడెంట్ అమర్నాథరెడ్డి, మట్లి భూషణం, వీఆర్ రెడ్డి, విజయసారథి రాజు, సుబ్బరామరాజు, నేతి సీతారామరాజు, వెంకట్రామరాజు సీతంపేట, ఆంజనేయులు, సంగమాగులపల్లె నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి

విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే మేడా

షికారిపాలెంలోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు అందాల్సిన ఫలాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సరదాగా వారితో ముచ్చటించారు. విద్యార్థులంతా జగన్ మావయ్యకు జై అంటూ ఎమ్మెల్యే ఎదుట నినాదాలు చేశారు.

గృహాలు నిర్మించని లబ్ధిదారులకు నోటీసులు

నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి



పక్కా గృహాలపై సమీక్షలో మాట్లాడుతున్న సీఎస్ఓ శ్రీలక్ష్మి

సిద్దవటం : పక్కా గృహాలు నిర్మించని 88 మంది లబ్ధిదారులకు, గృహ నిర్మాణాలకు రుణాలు పొంది సకాలంలో చెల్లించని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి (సీఎస్ఓ) శ్రీలక్ష్మి తహసీల్దారు శంకర్‌రావుకు ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం సాయంత్రం పక్కా గృహాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణాల కోసం లే అవుట్ కాలనీలలో లబ్ధిదారులకు విద్యుత్, నీటి సౌకర్యం వంటి సమస్యలు పరిష్కరించామని, పక్కా గృహాల లక్ష్యాలను అధికారులు సమన్వయంతో పని చేసి పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీలలో పక్కాగృహాల లక్ష్యాన్ని ఉగాది నాటికి 246 గృహాలు పూర్తి చేయాలని తెలిపారు. తహసీల్దారు శంకర్‌రావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ పులిరామ్‌సింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మానస, ఇన్‌చార్జి హౌసింగ్ ఏఈ చెన్నయ్య, వెలుగు ఏపీఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

సచివాలయ ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సీఎస్ఓ శ్రీలక్ష్మి హెచ్చరించారు. గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు డ్రస్ కోడ్, 24 రిజిస్టర్‌ల నమోదు, మూమెంట్ రిజిస్టర్, జాబ్ చార్ట్ తప్పనిసరి అని సూచించారు.

నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి

జగనన్న కాలనీ లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ బి.పులిరామ్‌సింగ్ తెలిపారు. మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో గురువారం లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీఓ పులిరామ్‌సింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మానసలు మాట్లాడుతూ సాకులు పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణానికి సహకరించాలన్నారు. లబ్ధిదారులకు పైప్‌లైన్ కనెక్షన్లు కల్పించామని తెలిపారు.

నేటి నుంచి జగనన్న పాల వెల్లువ గ్రామసభలు

రామాపురం : మండలంలోని చిట్లూరు, హసనాపురం, సరస్వతిపల్లె గ్రామాల్లో శుక్రవారం నుంచి జగనన్న పాల వెల్లువ గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీఓ హైదర్‌వలీ అన్నారు. 20న చిట్లూరు పంచాయతీ మజ్జిగవాండ్లపల్లె, 21న కల్పనాయినిచెరువు, 23న బండపల్లె పంచాయతీలోని పొత్తుకూరుపల్లె, 24న కొండావాండ్లపల్లె, హసనాపురం పంచాయతీలోని ఎర్రంగివాండ్లపల్లె, 25న కుమ్మరపల్లె, హసనాపురం కస్బా, సరస్వతిపల్లె గ్రామాల్లో జగనన్న పాల వెల్లువ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూటు ఆఫీసర్‌గా సురేష్‌కుమార్, మేటర్ ఏపీఎం రెడ్డెమ్మ, కో మేటర్, సీసీలు ఉంటారన్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరుకావాలన్నారు.

నాగిరెడ్డిపల్లెలో పలుచోట్ల చోరీలు

నందలూరు(రాజంపేట) : నాగిరెడ్డిపల్లె అర్బన్ పరిధిలో పలుచోట్ల చోరీలు జరిగాయి. గురువారం ఎస్ఐ మైనుద్దీన్ సంఘటన స్థలాలకు చేరుకుని పరిశీలించారు. నారాయణరాజుపేట రహదారిలోని చర్చి, ఎర్రిపాపయ్యగారిపల్లెలో మాతమ్మ ఆలయంలో తాళాలు పగుల గొట్టి హుండీలను ఎత్తుకెళ్లి పొలాల్లో పడేశారు. హుండీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పర్వతారోహణకు ఎన్నికైన రాయచోటి విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

రాయచోటి టౌన్ : సిక్కింలో జరిగే పర్వతారోహణ కార్యక్రమానికి పట్టణంలోని అర్చనా విద్యాసంస్థకు చెందిన డి.భానుప్రకాష్ ఎంపికయ్యాడు. గురువారం ఈ విషయాన్ని ఆ సంస్థ కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న భాను భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల సిబ్బంది తదితరులు విద్యార్థిని అభినందించారు.

నేడు సిద్దవటంలో ఉచిత కంటి పరీక్షలు

సిద్దవటం : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని కడప భారతీ ఆసుపత్రికి చెందిన పీఆర్ఓ కిషోర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కడప పట్టణంలోని శ్రీ భారతీ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించే కంటి పరీక్షలకు సంబంధించి డాక్టర్ స్వరూపారాణి, డాక్టర్ శివతేజరెడ్డి, మధురైకి చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యురాలు హారికరెడ్డి హాజరవుతారన్నారు. కంటి పరీక్షలకు వచ్చే వారు తమ ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ కార్డులను వెంట తీసుకు రావాలన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

రామాపురం: మండల పరిధిలోని కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ గువ్వలచెరువు జీత్ పంజాబీ డాబా సమీపంలో బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఈఘటనలో రమణ(49)అనే వ్యక్తి మృతి చెందాడు.ఎస్ఐ కొండారెడ్డి గురువారం వివరాలు వెల్లడించారు. రామాపురం మండలం కసిరెడ్డిగారిపల్లె పంచాయతీ కొత్త రోడ్డు నారాయణపురానికి చెందిన రమణ గువ్వలచెరువు వైపు నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళుతున్నాడు. రాయచోటి నుంచి వస్తున్న ఏపీ39 టీపీ 5391 అశోక్ లేలాండ్ వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో రమణ కాలికి,తలకు బలమైన గాయం కాగా పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన



సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా ర్యాలీ చేస్తున్న దృశ్యం

రాజంపేట : పోలీసుశాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను రాజంపేట గురువారం నిర్వహించారు. ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, రోడ్డు ప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాజంపేట పట్టణ సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. డీఎస్పీ శివభాస్కర్‌రెడ్డి పాల్గొని రోడ్డు ప్రమాదాలను ఏవిధంగా అడ్డుకట్టవేయాలో వివరించారు. ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి, ఏఎస్ఐ రాజు, పట్టణ పోలీసులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నందలూరులో..

కడప –రేణిగుంట జాతీయ రహదారిలోని నందలూరు బస్టాండు కూడలిలో ఆటోడ్రైవర్లకు ఎంవీఐ వినోద్‌కుమార్ అవగాహన నిర్వహించారు. మితిమీరిన వేగం పనికిరాదని, డ్రైవింగ్ లైసెన్సు ఉన్న వారే నడపాలని, ఓవర్‌లోడ్‌తో వెళ్లరాదని ఆటో డ్రైవర్లకు హితువు పలికారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బెటాలియన్‌లో యోగి వేమన జయంతి



నివాళి అర్పిస్తున్న కమాండెంట్ శ్రీనివాసరావు

సిద్దవటం : మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో గురువారం యోగి వేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఎస్.శ్రీనివాసరావు యోగి వేమన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేమన రాసిన కవితలు, పద్యాలు గురించి సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కె. ప్రభుకుమార్, అసిస్టెంట్ కమాండెంట్ కె. వెంకట్‌రెడ్డి, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు ఏఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ డివిజనల్ కార్మిక సంఘం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

రాజంపేట రూరల్ : డివిజనల్ విద్యుత్ కార్మిక సంఘం 1104 సర్వసభ్య సమావేశాన్ని గురువారం స్థానిక టీఎస్ఆర్ కల్యాణ మండపంలో నిర్వహించారు. డివిజనల్ పరిధిలోని 1104 కార్మిక సంఘానికి చెందిన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో నూతన డివిజనల్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజనల్ అధ్యక్షుడిగా కె.వాసుదేవరాజు, సెక్రటరీగా ఎస్.వెంకటసుబ్బయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జే.చంద్రశేఖర్, ట్రెజరర్‌గా ఏ.మునలయ్య, కే.ఓబులేశు, వి.సురేష్, ఓ.లక్ష్మినారాయణ, ఎస్.నాగరా, ఎస్.కిరణ్ కుమార్, ఆర్.కృష్ణంరాజు, ఎల్‌బీఎస్ కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న యూఎస్‌కే అధ్యక్షుడు కె.ప్రభుదాస్, ఎలక్షన్ ఆఫీసరుగా వై కృష్ణమూర్తి, అబ్జర్వర్‌లుగా సుధాకర్, ఎన్.పురుషోత్తం, బి.శ్రీనివాసబాబు వ్యవహరించారు. సమావేశంలో డివిజన్‌లోని అన్ని ప్రాంతాల నుంచి 1104 కార్మికులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి



బీజేపీ నేత శ్రీనివాసరాజుకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

రాయచోటి అర్బన్ : ఎస్సీ వర్గీకరణపై గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా బీజేపీ అధిష్టానంపై ఒత్తిడి తీసుకురావాలని ఆ పార్టీ నేతలకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బండకింద మనోహర్ మాదిగ విన్నవించారు. గురువారం ఆయన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నేతలతో కలసి బీజేపీ రాష్ట్ర మేధావుల సంఘం సభ్యుడు డాక్టర్ శ్రీనివాసరాజుకు ఆయన కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. వర్గీకరణ బిల్లును పార్లమెంటలో ప్రవేశపెట్టేలా బీజేపీ అధిష్టానంపై ఒత్తిడి తీసుకురావాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ నేత హరిబాబు, ఎంఎస్ఎఫ్ నేత శివతేజ, కో–కన్వీనర్ రామాంజి, ఎమ్మార్పీఎస్ రాయచోటి నేతలు ఆనంద్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని ఇబ్బందులున్నా ఆగని సంక్షేమం

గడప గడపకు మన ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



చిట్వేలి: సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు తదితరులు

చిట్వేలి : ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఆగకుండా అందజేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందని ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సి కందులవారిపల్లి సచివాలయ పరిధిలోని కేకే వడ్డిపల్లి, దిగుడూరు, మిట్టపల్లి హరిజనవాడలలో మండల కన్వీనర్ శ్రీనివాసులరెడ్డితో కలిసి పర్యటించారు. లబ్ధిదారులకు పథకాల లబ్ధిని వివరిస్తూ, బుక్‌లెట్‌ను అందజేశారు. అందరిని, ఆప్యాయంగా పలుకరిస్తూ, సమస్యల వినతులను స్వీకరిస్తూ వాటి పరిష్కార దిశగా అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న నాడు– నేడు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ ఈశ్వరయ్య, తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, నాయకులు రవి, సుబ్బరాయుడు, జయరామిరెడ్డి, రాముడు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నివాళి

ఓబులవారిపల్లె : అప్పగుంటపల్లె వద్ద చెట్టును ఢీకొని మృతి చెందిన పెద్దఓరంపాడు గ్రామనికి చెందిన ముద్దా సిద్దేశ్వర్‌రెడ్డి మృతదేహాన్ని గురువారం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ సాయికిషోర్‌రెడ్డి సందర్శించి నివాళి అర్పించారు. ముద్దా సుధాకర్‌రెడ్డి ఏకైక కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కుంటుంబ సభ్యులను పరమర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు నారాయణరెడ్డి, పాపిరెడ్డి చిట్వేలి మండల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, సుధకార్‌రాజు పాల్గొన్నారు.

పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు

రాజంపేట సబ్ కలెక్టర్ అహ్మద్‌ఖాన్



సబ్ కలెక్టర్‌ను అహ్మద్ ఖాన్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్

రైల్వేకోడూరు : రైతులకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని, విధి నిర్వహణలో పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని రాజంపేట సబ్ కలెక్టర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. గురువారం తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో విలేకర్లతో మాట్లాడుతూ మ్యూటేషన్లు, ఆన్‌లైన్‌ల ప్రక్రియ వంటి విషయాల్లో నిర్లక్ష్యం చేయకుండా పనిచేయాలని అధికారులకు సూచించారు. వీఆర్వోలు పనితీరు సక్రమంగా ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు అమరేశ్వరి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించండి

ఓబులవారిపల్లె : ప్రజలు, రైతులకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. మంగంపేట భూసేకరణ పనులు, హైవే రోడ్డుకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. అంతకుముందు సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మండలానికి విచ్చేసిన అహ్మద్ ఖాన్‌కు తహసీల్దార్ పీర్‌మున్నీ పుష్ప గుచ్ఛంతో ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. ఆర్ఐలు రామ్మోహన్ నాయుడు, సదాశివ, సర్వే డీటీ రామ్మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌ను సన్మానించిన ఏపీఎండీసీ సీపీఓ

మంగంపేట ఏపీఎండీసీ సీపీఓ వెంకటరమణ గురువారం రాజంపేట సబ్ కలెక్టర్ అహ్మద్ ఖాన్‌ను రాజంపేట ఆర్డీఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మంగంపేట భూసేకరణ పనులకు సంబంధించిన విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ముస్లిం మైనార్టీ నాయకులు

రాజంపేట రూరల్ : సబ్ కలెక్టరుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అహ్మద్ ఖాన్‌ను రాష్ట్ర వేర్‌హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ జాహిద్ అలీ ఆధ్వర్యంలో ముస్లింలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలిసిన మైనార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ముస్లిం మైనార్టీలకు చెందిన పలు సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో మసూద్ అలీఖాన్, కౌన్సిలర్ న్యాయమతుల్లా, మునిసిపల్ వైస్ చైర్మన్ మున్నా, నాయకులు అంజాద్, ఖాదర్ మొహిద్దీన్, మజీద్, ఖాదర్ బాషా, ఖాజా, అలీమ్, మహబూబ్ బాషా, చాకీర్ తదితరులు పాల్గొన్నారు.

మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



జడ్జి శ్రీనివాస కళ్యాణ్

సిద్దవటం : ఫిబ్రవరి 11న సిద్దవటం కోర్టు ఆవరణలో జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు, పిర్యాదుదారులు సద్వినియోగం చేసుకోవాలని సిద్దవటం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు. గురువారం జడ్జి చాంబర్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లా న్యాయాధికారిక సేవా సంస్థ సూచనల మేరకు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ ఆదాలత్‌ను కోర్టు ఆవరణంలో నిర్వహిస్తున్నామన్నారు. క్షణికావేశంలో కేసులు నమోదై కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారికి ఇది సదావకాశం అన్నారు. ఇందులో అన్ని రకాల కేసులు పరిష్కరిస్తామన్నారు. సిద్దవటం కోర్టు పరిధిలోని అట్లూరు, సిద్దవటం, ఒంటిమిట్ట మండలాల కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

రాష్ట్రాల హక్కులు, అధికారాలను హరిస్తున్న కేంద్రం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈశ్వరయ్య



మాట్లాడుతున్న ఈశ్వరయ్య

రాయచోటి అర్బన్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఆపహాస్యం చేస్తుండడంతో పాటు సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్న ఆ పార్టీని ప్రజలు ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సాంబశివ అధ్యక్షతన ఆపార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి బీజేపీ ప్రభుత్వం ముప్పుగా మారిందన్నారు. దేశ సమగ్రతను, లౌకికతత్వాన్ని, సామాజిక న్యాయాన్ని, ప్రజల హక్కులను కాపాడవలసిన బాధ్యత నుంచి మోడీ ప్రభుత్వం తప్పకుంటోందన్నారు. కేంద్రం అనుసరిస్తున్న మతతత్వ వైఖరితో దేశంలో లౌకికతత్వం ప్రమాదంలోనూ, రాజ్యాంగం సంక్షోభంలోనూ పడ్డాయన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, సహాయ కార్యదర్శి మహేష్, రాష్ట్రసమితి సభ్యుడు సాంబ, క్రిష్టప్ప, జిల్లానేతలు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, సాంబశివ, విశ్వనాథనాయక్, మురళీ మనోహర్‌రెడ్డి, సుమిత్ర, మండెం సుధీర్, రాధాక్రిష్ణ, జ్యోతి, చిన్నయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

లక్ష్యాలను బాధ్యతాయుతంగా పూర్తిచేయాలి

డైరీ ఆవిష్కరణలో కలెక్టర్ గిరీషా

రాయచోటి అర్బన్ : జిల్లాలో గ్రామీణ నీటిపారుదల శాఖ పరిధిలో కేటాయించిన లక్ష్యాలను అధికారులు బాధ్యతాయుతంగా పూర్తిచేయాలని కలెక్టర్ గిరీషా పీఎస్ ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన అధికారులతో కలసి ఏపీ గ్రామీణ నీటిసరఫరా ఇంజనీరింగ్ అసోసియేషన్ వారి 2023 నూతన సంవత్సరం డైరీని ఆవిష్కరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ పి.వి.ప్రసన్న కుమార్, జిల్లా సంఘం సభ్యులు సురేష్‌రెడ్డి, హరినాథరెడ్డి, రాజేష్‌నాయక్, హరి, మిథున్‌చక్రవర్తి, రాయచోటి డీఈఈ, ఏఈఈలు శ్రీనివాసులురెడ్డి, దినేష్, జయచంద్ర, రాజేష్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

సంబేపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధి కోసం వివిధ పథకాలను రూపొందించి దిగ్విజయంగా అమలు పరుస్తున్నారని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం రెడ్డివారిపల్లె పంచాయతీలోని సీఎం కొత్తపల్లెల్లో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో వసతుల కల్పనకు కృషి చేస్తోందన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమ ఫలాలు అర్హులకు అందిస్తూ దేశంలోనే సుపరిపాలన అందించే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఖ్యాతి గడించారన్నారు. ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల సహకారంతో మండలంలో అభివృద్ధిని చేపడతామన్నారు. రోడ్డు నిర్మాణంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, యువరాజునాయుడు తదతరలు పాల్గొన్నారు.

పరిశోధనకు పేటెంట్

రాజంపేట : వాహనాలలో వాడే గేర్‌బాక్స్‌కు మెరుగైన ప్రత్యామ్నాయాన్ని కనుగొన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలోని ఏఐటీఎస్ ప్రొఫెసర్ డి.కృష్ణమోహనరాజు బుధవారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. ఎన్ ఎఫిషియంట్ కంటిన్యూయస్ వేరియబుల్ ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ అనే విధానం గేర్‌బాక్స్‌కు ప్రత్యామ్నాయంగా నిలుస్తుందన్నారు. ఆయన ఇప్పటి వరకు చేసిన పరిశోధనలకు 25 పేటెంట్‌లను అందుకున్నట్లు చెప్పారు. ఏఐటీఎస్ అధినేత చొప్పాగంగిరెడ్డి, ఈడీ చొప్పా అభిషేక్‌రెడ్డి, వైస్‌చైర్మన్ చొప్పాఎల్లారెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు. అభినందించారు.